01ATP27F_01ATP27F.qxd 27-03-2026 PM 11:04 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 28 మార్చి 2026 పేజీలు : 04


# కిరాతకుడిపై కాల్పులు..సర్వత్రా హర్షాతిరేకాలు

- సంఘటన పున:సమీక్షలో పోలీసులపై నిందితుడి దాడి
- సీఐ, కానిస్టేబుల్‌ను గాయపరచి తప్పించుకునే యత్నం
- రెండు కాళ్లకు గురిపెట్టి కాల్పులు జరిపిన పోలీసులు
- శభాష్..పోలీస్ అంటూ ప్రజల ప్రశంసలు
- సంఘటన తీరును వివరించిన ఎస్పీ జగదీష్






సీఐ రామసుబ్బయ్యను ఆసుపత్రికి తరలిస్తున్న సిబ్బంది, కానిస్టేబుల్ వెంకటేష్‌నాయక్‌ను ఆసుపత్రికి తెస్తున్న సిబ్బంది,సీఐ, కానిస్టేబుళ్ల ఎడమ చేతులకు గాయాలు

**యాడికి(తాడిపత్రి), మార్చి 27, ప్రభాతవార్త:**
రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృషించిన కోనుప్పలపాడు బాలుడి అపహరణ, హత్యోదంతానికి సంబంధించిన కేసులో నిందితుడు సర్వేష్‌పై శుక్రవారం పోలీసులు జరిపిన కాల్పులపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఏడేళ్ల చిన్నారిపై కిరాతకానికి పాల్పడిన కిరాతకుడికి తగిన శిక్ష విధించారని పోలీసుల చర్యలపై పలువురు ప్రశంసలు కురిపించారు. పోలసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. యాడికి మండలం కోనుప్పలపాడుకు చెందిన చిన్నారి వేంచంద్రను అడవిలోకి తీసుకెళ్లి అతి కిరాతకంగా చంపాడని పోలీసులు భావిస్తున్న నిందితుడు సర్వేష్ మరోసారి పోలీసుల నుంచి తప్పించుకునే యత్నంలో వారిపై దాడికి దిగడంతో వారు కాల్పులు జరపాల్సి వచ్చింది. సంఘటన జరిగిన తీరును పున:సమీక్షించడంలో భాగంగా శుక్రవారం తెల్లవారు జామున సర్వేష్‌ను వెంట తీసుకొని నాలుగు వాహనల్లో పోలీసు సిబ్బందితో కలసి సీఐలు శ్రీనివాసులు, రామసుబ్బయ్యలు, సిబ్బంది కోనుప్పలపాడు, కుందనకోట గ్రామాల మీదుగా చిన్నారి మృతదేహం లభ్యమైన ప్రాంతం వరకు వెళ్లారు. అక్కడ సంఘటన జరిగిన తీరును విచారిస్తుండగా నిందితుడు సర్వేష్ అక్కడే పడున్న ఖాలీ బీరు సీసా తీసుకొని కానిస్టేబుల్ వెంకటేష్ నాయక్‌పై దాడిచేసి గాయపరిచాడు. అడ్డుకోబోయిన సీఐ రామసుబ్బయ్య ఎడమ చేతిని కూడా గాయపరచి మిగతా 4 లో...

# నాటి శ్రీరాముడి ఆదర్శపాలనే నేటి చంద్రబాబు పాలన

- అనంతపురం బళ్లారి బైపాస్ రోడ్డు షిర్డీ సాయిబాబా ఆలయంలో
- శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి




పూజల్లో పాల్గొని అర్చకుల ఆశీర్వాదం తీసుకుంటున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

**అనంతపురం, మార్చి 27 ప్రభాతవార్త బ్యూరో**
ఆనాటి శ్రీరామ రాజ్యంలో శ్రీరామచంద్రుని పాలనే ఆంధ్రప్రదేశ్‌లో నేడు కొనసాగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి సుపరిపాలన ఆదర్శమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అనంతపురం బళ్లారి బైపాస్ రోడ్డు షిరిడి సాయి బాబా దేవాలయంలో శనివారం శ్రీరామనవమి వేడుకల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయంలో సీతారామ లక్ష్మణులు, ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ పూజాల నుంచి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఇంతకుముందు ఆలయ కమిటీ సభ్యులు ప్రసాద్ రిటైర్డ్ తహసీల్దార్ నీలకంఠారెడ్డి, కమిటీ సభ్యులు, ఆలయ పండితులు మాజీ మంత్రికి ఘన స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ..ఆనాటి శ్రీరామచంద్రుని పాలనే మనందరికీ నేటికీ ఆదర్శనీయమన్నారు. అదే బాటలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏపీలో ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. రాముడు పరిపాలన ఏ విధంగా ఉంటుందో సీతాదేవి ఒక మహిళగా భర్తకు ఒక భార్యగా ఏ విధంగా ఉండాలో లక్ష్మణుడు ఒక సోదరునికి ఎలా మెలగాలో, ఆంజనేయుడు నమ్మకస్తుడిగా విశ్వసనీయుడిగా ఆపద్బాంధవుడిగా స్నేహితుడిగా ఏ విధంగా ఉండాలో నేటి సమాజానికి ఆదర్శనీయులుగా నిలిచారని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీరామచంద్రుడిలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లక్ష్మణుడిలా, ఒక హనుమంతుడిలా రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు చేస్తున్నారని కొనియాడారు. మాజీ మంత్రితో పాటు పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భర్తను రోకలితో కొట్టి హత్య చేసిన భార్య

- ఆరు నెలల తర్వాత వెలుగులోకి వచ్చిన సంచలన ఘటన - కూతురితో ఘర్షణతో బయటపడిన హత్య రహస్యం
- వివాహేతర సంబంధమే కారణమా..? - కూతురుతో కలిసి రూరల్ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయిన సుకన్య



భార్యాభర్తల ఫైల్ ఫోటో

**అనంతపురం క్రైమ్ / కళ్యాణదుర్గం, మార్చి 27 ప్రభాతవార్త:**
మానవ సంబంధాల విలువలు క్షీణిస్తున్నాయన్న భావన కలిగించే దారుణ ఘటన కళ్యాణ దుర్గం మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివాహేతర సంబంధం నేపథ్యంలో భార్య తన భర్తను రోకలితో తలపై కొట్టి హత్య చేసిన సంఘటన ఆరు నెలల అనంతరం బయట పడటంతో స్థానికంగా కలకలం రేగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కళ్యాణదుర్గం మండల పరిధిలోని గొళ్ళ గ్రామపంచాయతీ పాత చెరువు గ్రామానికి చెందిన సుకన్యకు, బెలుగుప్ప మండలం అనిమిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన హనుమంతుతో 2009లో వివాహమైంది. హనుమంతు గొర్రెల కాపరిగా జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. వీరికి సందీప్ (14), అమృత (16) అనే ఇద్దరు సంతానం ఉన్నారు. ఇటీవల కాలంలో హనుమంతు తరచూ మద్యం సేవించి ఇంటికి రావడంతో భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నట్టు సమాచారం. ఈ క్రమంలో సుకన్యకు మరో వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడినట్లు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సుమారు ఆరు నెలల క్రితం రాత్రి భర్తతో జరిగిన ఘర్షణలో సుకన్య రోకలితో హనుమంతు తలపై బలంగా కొట్టడంతో అతడు అక్కడికక్కడే కుప్పకూలినట్లు తెలిసింది. ఈ ఘటన కూతురు అమృత కళ్లముందే జరగడంతో ఆమె తీవ్ర భయాందోళనకు గురైంది. విషయం బయటపెడితే తనను కూడా చంపేస్తానని బెదిరించడంతో కూతురు భయంతో మౌనం పాటించి నట్లు సమాచారం. అనంతరం కొన ఊపిరితో ఉన్న భర్తను ఇంటి ఆవరణ లోనే పూడ్చిపెట్టినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. భర్త కనిపించడం లేదంటూ సుకన్య కళ్యాణదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం గమనార్హం. కాలం గడుస్తుండగా హనుమంతు ఎక్కడికో వెళ్లిపోయాడని బంధువులు భావించారు. అయితే ఇటీవల శ్రీరామనవమి సందర్భంగా సుకన్యతో సంబంధం ఉన్న వ్యక్తి ఇంటికి రావడంతో కుటుంబంలో అనుమానాలు తలెత్తాయి. భయంతో ఉన్న కూతురు అమృత తండ్రి హత్య విషయం తమ్ముడు సందీప్, బంధువులకు వెల్లడించడంతో అసలు ఘటన బయటపడింది. దీంతో బంధువులు ప్రశ్నించగా సుకన్య నేరాన్ని ఒప్పుకుని, కూతురితో కలిసి రూరల్ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయింది. పండుగ కారణంగా అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఇంటి ఆవరణలో పాతిపెట్టిన మృతదేహానికి పోస్టుమార్టం ప్రక్రియను శనివారానికి వాయిదా వేసినట్లు సమాచారం. ఈ ఘటనలో ఉన్న అనుమానాస్పద అంశాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

# శ్రీరామనవమి వేడుకల్లో ఆనందంగా పాల్గొన్న ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మంచు ఫెర్రర్ దంపతులు



కోదండ రామాలయంలో శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఆర్ డి టి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మంచో ఫెర్రర్ దంపతులు




**అనంతపురం, మార్చి 27, (ప్రభాత వార్త బ్యూరో)**
శ్రీరామనవమి పండగను పురస్కరించుకొని స్థానిక రెవిన్యూ కాలనీలోని శ్రీ కోదండ రామాలయంలో వేడుకలు శుక్రవారం కన్నులు పండుగగా జరిగాయి.వివిధ రకాల పూలు, ఆభరణాలు, ఇతర వస్తువుల అలంకరణతో తీర్చిదిద్దబడిన సీతారాముల స్వాములవారికి పూజలు ఘనంగా జరిగాయి.. శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా ఆనందం కలిగించే రీతిలో పెద్ద ఎత్తున హాజరైన భక్తుల సమక్షంలో వేడుకలు జరిగాయి .ఇటీవల కేంద్రప్రభుత్వం ఆర్.డి.టి సంస్థకు ఫారిన్‌ఫండ్స్ ఇన్వెస్ట్మెంట్ (ఎఫ్.సి.ఆర్.ఏ) అనుమతులు వచ్చాయి.. ఈ సంతోషదాయ కమైన పరిణామాన్ని భక్తులందరి సమక్షంలో ఆర్. డి. టి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మంచో ఫెర్రర్ , ఆయన సతీమణి విశాల ఫెర్రర్ దంపతులు శ్రీసీతారాముల కల్యాణములో పాల్గొనడం ప్రత్యేకఆకర్షణగానిలిచింది. ఈ కార్యక్రమంలో రవికాంత్‌రమణ,శ్రీరామాలయకమిటీ కార్యదర్శి అయిన వివేకానంద యోగ సంస్థ అధ్యక్షులు ఎం .రాజశేఖరరెడ్డిలు ఫెర్రర్ దంపతులను సన్మానించి నారు .ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, కృష్ణ, గురుమూర్తి రెడ్డి, సోమసుందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా భరత్‌శర్మ స్వాములబృందం కార్యక్రమాన్ని గొప్పగా నిర్వహించారు. వందలాదిమంది భక్తులకు పెసర బ్యాళ్ల , బెల్లం పానకం అన్నప్రసాదం వితరణ చేశారు.

# శ్రీరామస్మరణతో ప్రతిధ్వనించిన నగర వీధులు

- ప్రత్యేక ఆకర్షణగా అయోధ్యరాముడు, భారీ గా సాగిన బైక్ ర్యాలీ
- ఆత్మీయ అతిథిగా విచ్చేసిన రాధామనోహరదాను






ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతున్న రాధామనోహరదాను

**అనంతపురం వైద్యం మార్చి 27 ప్రభాతవార్త**
జై శ్రీరామ్‌ఖి అంటూ వేలాదిగా తరలి వచ్చిన యువకుల శ్రీరామ శరణు ఘోష అనంతపుర వీధులలో ప్రతిధ్వనించింది. కాషాయ ధ్వజాలను చేతబూని హిందు సంస్థల ప్రతినిధులు శుక్రవారం నగర వీధుల్లో కదం తొక్కుతూ నిర్వహించిన బైక్ ర్యాలీ శ్రీరామ నవమి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీరామ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సర్వాంగ సుందరంగా అయోధ్య రాముడి ప్రతిమలతో ముస్తాబైన వాహనాలతో భారీ ఎత్తున ర్యాలీ జరిగింది. నగర వీధుల్లో కులమతాలకతీతంగా అధిక సంఖ్యలో బైకులు, ఇతర వాహనాలు నగరమంతటా ఆనందోత్సాహాలతో హిందుత్వ నినాదాలు చేస్తూ అందరిలో హుషారెక్కించారు. రాముడే జాతికి ఆదర్శం అంతకు ముందు హిందూ" ఐక్యతే లక్ష్యంగా సాగిన ర్యాలీని స్థానిక కొత్తూరు జూనియర్ కాలేజ్ వద్ద ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆధ్యాత్మిక ప్రచారకుడు రాధామనోహరదాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆత్మీయ అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా బైక్ ర్యాలీ ఏర్పాటు చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు, ఎంఎస్ రాజుతో మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు దర్పణమైన శ్రీరామ నవమి పడుకలు అందరిలో ఐక్యతను తెచ్చి పటిష్ట భారతదేశాన్ని నిర్మించాలని



ఆకాంక్షించారు. శ్రీరాముడే హైందవజాతికి ఆదర్శపురుషుడని రామాయణ ప్రాశస్త్యాన్ని వివరించారు. కార్యక్రమంలో ఆహూడా చైర్మన్ వరుణ్. వీరశైవజంగమ కార్పొరేషన్ చైర్మన్ స్వప్నశంకర్, గ్రంథాలయసంస్థ చైర్మన్ వడ్డే వెంకట్, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకండ్ల రాజేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్ దూపకుంట్ల శబరీ వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి పరచూరి భవాని రవికుమార్ కోశాధికారి హితేన్ జైన్, ఉపాధ్యక్షులు గల్లా హర్ష తదితరులు పాల్గొన్నారు.

# మడకశిరలో పెరిగిన సైకిల్ జోరు..

- అంచనాలకు భిన్నంగా మడకశిర అభివృద్ధి.. - మడకశిర అభివృదే లక్ష్యంగా ఆ ఇద్దరి పనితీరు - ఆ ఇద్దరు నేతలతో మడకశిర టిడిపి కంచుకోట కానుందా..



**రొళ్ల మార్చి27 (ప్రభాతవార్త)**
శ్రీ సత్యసాయి జిల్లాలో మడకశిర నియోజకవర్గానికి వెనుకబడిన నియోజకవర్గంగా పేరుంది. 2024 ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా గెలుపొందిన జిల్లా అధ్యక్షులు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నిరంతరం శ్రమిస్తూ వెనుకబడిన నియోజకవర్గం అన్న పేరును లేకుండా చేసేందుకు కృషి చేస్తున్నారు. అందులో భాగంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలులో,ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో ఆయన ముందున్నారు. పేరుకు మడకశిర నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతం అయినప్పటికీ బలమైన నాయకులు ఈప్రాంతం నుంచి పుట్టుకొచ్చారు. అధికార టీడీపీ కూడా బలమైన నాయక శ్రేణులను కలిగి ఉంది.మాజీ ఎమ్మెల్యేలను, సీనియర్ నాయకులను కలుపుకుపోతున్న ప్రస్తుత ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మడకశిర నియోజకవర్గాన్ని ప్రత్యేక నియోజకవర్గంగా తయారు చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. అందుకోసం నాయకులు, కార్యకర్తలు కూడా ఆయనకు సహకరిస్తూ తెలుగుదేశం పార్టీకి మడకశిర నియోజకవర్గాన్ని కంచుకోట కన్నా మిన్నగా తయారు చేసేందుకు సమన్వయంగా ముందుకు కదులుతున్నారు.జిల్లాలోనే ప్రత్యేకించి అధికార తెలుగుదేశం పార్టీకి స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుతో పాటు మరో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మరో మాజీ ఎమ్మెల్యే అదనపు బలంతో ఉమ్మడి అనంతపురం జిల్లా లోనే టీడీపీకి మడకశిర కంచుకోటగా మారుతుంది. గతంలో వైసీపీకి కంచుకోటగా ఉన్న మడకశిర గడిచిన 22 నెలల్లో చోటుచేసుకుటున్న రాజకీయ సమీకరణల నేపథ్యంలో క్రమేణా సైకిల్ బలం పెరుగుతూ వస్తుంది. స్థానికంగా తెలుగుదేశానికి బలమైన నాయకత్వంతో పాటు పార్టీని కంటికి రెప్పలా కాపాడుకునే నిజమైన సైనికులు మరింత బలంగా మారుతున్నారు.దీంతో ఎమ్మెల్యే సారధ్యంలో ఓ వైపు పార్టీ మరింత బలోపేతం కావడంతో పాటు మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు కూడా పరుగులు పెడుతున్నాయి.2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా బరిలోకి దిగిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టారు.అప్పటికే మడకశిర నియోజకవర్గానికి బలమైన నేతగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఎమ్మెల్యేకు అండగా ఉండడంతో గడిచిన 22 నెలలుగా రాజకీయ విశ్లేషకుల అంచనాలకు భిన్నంగా మడకశిరలో సైకిల్ జోరు పెరుగుతూ వస్తుంది.ఇలా ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి స్వామి తమదైన శైలిలో దూకుడుగా పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ,అన్నీ మండలాల్లోనూ పార్టీ క్యాడర్ను మరింత ఉత్తేజ పరిచేలా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ వస్తున్నారు.దీంతో ఉమ్మడి జిల్లాలోనే మరే నియోజకవర్గంలో లేని విధంగా మడకశిరలో టిడిపికి పార్టీ బలం వేగం ఎప్పటికప్పుడు మరింత పెరు గుతుందన్న అభిప్రాయం రాజకీయ విశ్లేషకుల్లో బలంగా వ్యక్తమోతుంది. ప్రత్యేకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మడకశిర నియోజకవర్గంపై మిగతా 3 లో...

# 50శాతం వడ్డీ మాఫీతో పన్ను చెల్లించడానికి నాలుగు రోజులే గడువు

-ఐదు ప్రాంతాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశాం - అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియగం చేసుకోండి- కమిషనర్



కమిషనర్ ఎం.జస్వంత రావు

**అనంతపురం మార్చి27 ప్రభాతవార్త**
నగర ప్రజల సౌలభ్యం కోసం ఆస్తిపన్ను చెల్లించడానికి ప్రభుత్వం 50శాతం వడ్డీ మాఫీ చేస్తూ ప్రత్యేక జిఓ విడుదల చేసిన విషయం తెలిసిందే, ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవడానికి నగర ప్రజలకు కేవలం నాలుగు రోజులు మాత్రమే గడువు వుంది. చివరి రెండు రోజులు సర్వర్ మొరాయించే ప్రమాదం కూడా వుండవచ్చు. ప్రభుత్వం కల్పించిన ఈ అవాకాశాన్ని ఈ నెల 31వ తేదీలోపు సద్వినియోగం చేసుకోవాల్సి ంటుంది. కావున ఆస్తి పన్ను పెండింగ్ వున్న నగరప్రజలు సకాలంలో, గడువు కంటే ఒకటి, రెండు రోజులు ముందే చెల్లించి వడ్డీ మాఫీ సద్వినియోగం చేసుకోవచ్చు. గతంలో కూడా ఆఖరు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా సర్వర్లు మొరాయించడం, పన్ను చెల్లించడానికి వచ్చిన వారు గంటల తరబడి వేచి వుంటూ ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే.

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి -కమిషనర్ ఎం.జస్వంతరావు**

ప్రభుత్వం కల్పించిన 50శాతం వడ్డీ మాఫీ అవకాశాన్ని సకాలంలో చెల్లించి సద్వినియోగం చేసకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జస్వంతరావు నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ పన్ను చెల్లించడానికి నగరపాలక సంస్థ కార్యాలయంతో పాటు ప్రజలు సౌకర్యార్థం ఐదు ప్రాంతాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని, సెలవు దినాలతోపాటు పండుగ రోజుల్లో కూడా ఈ కౌంటర్లు పనిచేస్తాయని ఆయన తెలిపారు. ఈ ప్రత్యేక కౌంటర్లు సెలవు దినాల్లో కూడా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు పనిచేస్తాయన్నారు.
ఆన్‌లైన్ ద్వారా చెల్లించడానికి హెచ్‌టిటిపిఎస్://సిడిఎంఎ.ఎపి. జిఒవి.ఇన్/ వెబ్‌సైట్‌లో క్రెడిట్, డెబిట్ కార్డులు, నెట్‌బ్యాంకింగ్, యుపిఐ ద్వారా చెల్లించవచ్చని, డిడి రూపంలో సైతం అందజేయవచ్చన్నారు. సకాలంలో నగర ప్రజలు పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వేణుగోపాల్ నగర్ (5వ సచివాలయం), పాతవూరు (17వ సచివాలయం), శ్రీనగర్ కాలనీ (52వ సచివాలయం), రామ్‌నగర్ (54వ సచివాలయం), రెండవ రోడ్డులోని స్టడీ పార్కు పక్కన వున్న (64వ సచివాలయం)లల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని, నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

02ATP27_02ATP27.qxd 27-03-2026 PM 10:37 Page 1



# ఘనంగా లక్ష్మీరంగనాథ స్వామి కల్యాణ మహోత్సవం

బ్రహ్మసముద్రం మార్చ్ 27 ప్రభాతవార్త


స్వామివారికి ప్రత్యేక పూజలు దృశ్యం


స్వామివారి కళ్యాణం దృశ్యం

మండల పరిధిలోని వేపులపర్తి గ్రామమునందు శ్రీ రంగనాథ స్వామి దేవాలం నందు నూతనంగా నిర్మించిన కల్యాణ మంటపం నందు శ్రీ లక్ష్మీరంగనాథ స్వాముల క్షళ్యాణం కన్నులవిందు గా పౌరోహితుల మంత్రో చ్ఛారనల తోమంగళ వాయిద్యాల తో ఘనంగా జరిగింది. స్వామివారికి గుమ్మగట్టగ్రామ నకు చెందిన మాజీ యంయల్ఎ కుమారుడు మీనా. ద్రాక్షాయి నులు పట్టువస్త్రాలు సమర్పించారు. స్వామివారిని రంగురంగుల పూలతో అలంకరించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు భారీగా వచ్చి స్వామివారి కళ్యాణ తిలకించారు ఆలయ కమిటీ వారు భక్తదులకు భోజనం వసతి కల్పించారు నేటినుండి తొమ్మిది రోజులు బ్రహ్మోశ్చవాలు జరుపబడును నేడు రథోశ్చవసం ఘనంగా నిర్వహించ బడు నని ఆలయకమిటి తెలియ చేసారు రథోషత్స వానికి ఆలయాన్ని సుందరంగా తీర్చి దిద్దారు ఈ రథోశ్చవాన్ని తిలకిం చడానికి సూదుర ప్రాంతాలనుండి భక్తదువచ్చి స్వామివారికి దర్శించుకున్నారు భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

కంబదూరు, మార్చి 27, ప్రభాతవార్త


ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న సీతారాముల విగ్రహాలు

కంబదూరు మండల కేంద్రం లోని కోటవీధిలో వెలిసిన కోదండ రామస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామ లక్ష్మణుల విగ్రహాలకు ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. ఉదయం సుప్రభాత సేవ, మంగళ శాసనం, అనంతరం విగ్రహాలను కొలువుంచి వేద మంత్రాలతో సీతారాముని కళ్యాణం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శ్రీరామనవమిని పురస్కరించుకుని సీతారాముల వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయంనుంచి భక్తులు సీతారాములవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంకోసం వచ్చినభక్తులకు ఆలయఅర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. హిందు దైవ సేవకుల సంఘం ఆధ్వర్యంలో జైశ్రీరామ్ అంటూ పురవీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. కంబదూరు మండల వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలను భక్తులు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు ,ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.


కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు హాజరైన భక్తుల దృశ్యం

# వైభవంగ సీతారాముల తిరుకళ్యాణోత్సవం





ఆంజనేయస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణం, ఆంజనేయస్వామి ఆలయంలో హోమం నిర్వహిస్తున్న వేద పండితులు

డి.హిరేహాళ్ మార్చి 27 ప్రభాతవార్త

శ్రీరామనవమి పండుగ సందర్భంగ ఆంజనేయస్వామి ఆలయంలో సీతారాముల తురుకల్యాణోత్స వం ప్రధాన అర్చకులు రామాంజనేయులు, పవన్ కుమార్ లు ఈవో నరసింహారెడ్డి, ఎంపీటీసీ గంగాధర, గ్రామ పెద్దలు, భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహించారు. శుక్రవారం డి.హిరేహాళ్ మండలం మురడి ఆంజనేయస్వామి దేవాలయంలో ముందుగ సీతారామ, లక్ష్మణ సమేతంగ ఆంజనేయస్వామికి అభిషేకం చేసి వేదమంత్రాలతో సీతారాముల తిరుకల్యాణోత్స వ కార్యక్రమం జరిపించారు. సీతారాముల కల్యాణ మహోత్సవం సందర్భంగ ఈ సంవత్సరం పుష్కలంగా వర్షాలు కురవాలని, పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవనం సాగించాలని ఆలయ ప్రాంగణంలో పేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య ఘనంగ హోమం జరిపించారు. సీతారాముల కల్యాణ మహోత్సవం ప్రతి ఏటా శ్రీరామనవమి పండుగ సందర్భంగ నిర్వహిస్తున్నట్టుగానే ఈ ఏడాది కూడా సాంప్రదాయబద్ధంగ వేదమంత్రాల ఉచ్చరణతో భక్తుల సమక్షంలో కన్నుల పండువగా సీతారాముల కల్యాణం జరిపించారు.

# ఘనంగా వాడవాడల సీతారాముల కళ్యాణం మహోత్సవం వేడుకలు

తాడిమర్రి మార్చి 27 (ప్రభాతవార్త)


సీతారాముల కళ్యాణం అనంతరం గ్రామంలో ఊరేగిస్తున్న భక్తులు

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా శుక్రవారం సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తాడిమర్రి, మోదుగులకుంట, ఆత్మకూరు, శివంపల్లి, కునుకుంట్ల, మద్దలచెరువు, దాడితోట, చిల్ల కొండయ్యపల్లి తదితర గ్రామాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించి కల్యాణ మహోత్సవాన్ని కనుల పండుగగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మేళ తాళాలు, మంగళ వాయిద్యాల, డప్పుల నడుమ సీతారామ లక్ష్మణ ఉత్సవ విగ్రహాలను ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలన్నీ రామనామ స్మరణతో మార్మోగాయి. వేడుకలకు హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం

హిందూపురం టౌన్ మార్చి 27 ప్రభాతవార్త


సీతారాముల కళ్యాణం నిర్వహించిన దృశ్యం

హిందూపురం పట్టణంలోని మోడల్ కాలనీలో వెలిసిన శ్రీ వ్యాసరస ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో శుక్రవారం శ్రీరామనవమి పండుగ సందర్భంగా సీతారాముల కళ్యాణోత్స వం వైభవంగా జరిగింది. సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో మైదానంలో ఏర్పాటుచేసిన ఉట్ల పరుస ఘనంగా నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు రమేష్ రెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అర్జునాయక్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రవితేజ రెడ్డి, ఆలయ పూజారి మహేష్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్న ప్రసాదాలు పంపిణీ


అన్న ప్రసాదాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్ మార్చి 27 ప్రభాతవార్త

శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని శుక్రవారం సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నిర్ణయం సభ్యుల ఆధ్వర్యంలో కుల మతాలకు అతీతంగా శ్రీరామనవమి పండుగను నిర్వహించారు. శ్రీరామనమస్మరణతో హనుమంతుడి చిత్రపటానికి పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు అన్నప్రసాదాలను, పానకం పంపిణీ చేశారు. దేవుడి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆదెబ్బ, అశ్వర్థ, బాబు, నాగరాజు, సూర్యనారాయణ రెడ్డి, ఆదిశేషు, రజాక్, కిరణ్, ఆనంద్ కుమార్, డిఎల్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షిలో కన్నులపండువగా సీతారాముల కళ్యాణం

లేపాక్షి, మార్చి 27 ప్రభాతవార్త


కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలోని కోదండ రామాలయంలో సీతారాముల కల్యాణోత్స వం శుక్రవారం కన్నులపండువగా జరిగింది. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని వెంకటనారాయణప్ప కుటుంబ సభ్యులు, బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సీతారాముల మూలవిరాట్టుకు శాస్త్రోక్తంగా అభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు జరిపారు. అనంతరం స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను "జై శ్రీరామ్" నామస్మరణల మధ్య ఆలయం నుండి కల్యాణ వేదిక వరకు తీసుకువచ్చారు. భక్తుల జయజయధ్వానాల మధ్య వేదపండితులు మంత్రోచ్ఛారణలతో సీతారాముల కల్యాణాన్ని కన్నులపండువగా జరిపించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో వెంకటనారాయణప్ప కుటుంబ సభ్యులతో పాటు వైస్ ఎంపిపి అంజనరెడ్డి, టీడీపీ అధికార ప్రతినిధి ఆనంద్‌కుమార్, బ్రహ్మానందరెడ్డి, వెచ్చం రవీంద్రనాథ్, హనుమంతు, బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు. లేపాక్షి పరిసర గ్రామాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామివారి కళ్యాణాన్ని తిలకించి పునీతులయ్యారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేపట్టారు.


కళ్యాణోత్సవానికి హాజరైన భక్తులు

# బిసలమానేపల్లిలో కన్నులపండువగా సీతారాముల రథోత్సవం

లేపాక్షి, మార్చి 27 ప్రభాతవార్త


పూజల్లో పాల్గొన్న భక్తులు

లేపాక్షి మండల పరిధిలోని బిసలమానేపల్లి గ్రామంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం శ్రీసీతారామచంద్రమూర్తి రథోత్స వం భక్తజన సందోహం నడుమ అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం ఆలయ అర్చకులు స్వామివారి మూలవిరాట్టుకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం సీతారామ లక్ష్మణుల ఉత్సవ విగ్రహాలను భక్తులు "జై శ్రీరామ్" నామస్మరణల మధ్య ఊరేగింపుగా రథం వద్దకు తీసుకొచ్చారు. ఆలయం వద్ద ప్రారంభమైన రథోత్స వం గ్రామ పురవీధుల గుండా సాగింది. భక్తులు తరలివచ్చి రథాన్ని లాగారు. భజనలు, కీర్తనలతో గ్రామ వీధులన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. మహిళలు రథం వద్ద కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపి టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప, టిడిపి అధికార ప్రతినిధి ఆనంద్‌కుమార్, జనసేన నాయకులు లోకేష్, గ్రామ పెద్దలు వెంకటాచారి, ప్రభాకర్, అశ్వర్థనారాయణ, తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పెద్దసంఖ్యలో గ్రామ మహిళలు, భక్తులు పాల్గొని రథోత్స వాన్ని విజయవంతం చేశారు.


బిసలమానేపల్లిలో రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

# ఘనంగా రామ్ చరణ్ జన్మదిన వేడుకలు



కేక్ కటింగ్ చేస్తున్న చక్రవర్తి

హిందూపురం మార్చి 27 ప్రభాతవార్త

హిందూపురం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు చక్రవర్తి ఆధ్వర్యంలో హీరో కొణిదెల రామ్ చరణ్ జన్మదిన వేడుకలు పట్టణంలోని పరిగి రోడ్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపకులు రవణం స్వామి నాయుడు ఆదేశాల మేరకు మెగా యూత్ ఫోర్స్ జాతీయ కన్వీనర్ ఏడిద బాబి సూచనల మేరకు హిందూపురం మెగా యూత్ ఫోర్స్ చక్రవర్తి నేతృత్వంలో ఈ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో చక్రవర్తి మిత్ర బృందం మంజునాథ్, విజయ్, రాజు, వెంకటేష్, సుధాకర్, శంకర్, అంజి, పృద్వి రాజు, అది, నవీన్, నాసిర్, నాగేంద్ర, రాఘవేంద్ర, హనుమంతురాయప్ప, నాగప్ప, సురేష్ పాల్గొన్నారు.

# బాలుడి వైద్యానికి వారధి చేయూత

హిందూపురం టౌన్ మార్చి 27 ప్రభాతవార్త


సాయం అందిస్తున్న రాము

ఎస్ఎంఎ 2 అరుదైన ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న లేపాక్షి కి చెందిన బాలుడు కేయాన్స్ వైద్యం కోసం వారధి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జనసేన నాయకులు నిమ్మకాయల రాము రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా ఈ సహాయం చేసినట్టు రాము వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సీతారాముల శోభాయాత్ర

కనేకల్లు మార్చ్ 27 ప్రభాతవార్త


శ్రీరాముని శోభాయాత్ర దృశ్యం

కనేకల్ పట్టణంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవమును పలు దేవాలయంలో ఘనంగా నిర్వహించారు, శుక్రవారం రోజున ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ఉన్న శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి దేవాలయంలో మరియు నూతనంగా నిర్వహించిన రామ్ నగర్ లోని శ్రీ సీతారాముల దేవాలయంలోనూ దేవస్థానం లో ఉదయమే స్వామివార్లకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం ప్రారంభం విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం మాంగల్య పూజలు నిర్వహించి ముత్యాల తలంబ్రాలతో అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు వడపప్పు పానకం అందరికీ వినియోగం చేశారు అనంతరం భక్తాదులు అన్నప్రసాదన్ని స్వీకరించారు. మధ్యాహ్నం వైఎస్ఆర్ పార్టీ రాయదుర్గం వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకుడు మెట్టు గోవింద్ రెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు, మరియు నాయకులు కార్యకర్తలు కూడా స్వామివారిని దర్శించుకున్నారు. మరియు సాయంకాలం శ్రీరాముని శోభయాత్ర రామ్ నగర్ నుండి దిగువ గేరి శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం వరకు విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిన్నపిల్లలచే కోలాటం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

గుడిబండ మార్చి 27 ప్రభాతవార్త


శ్రీరామనవమి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధి లోని చిగతుర్పి గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఇటీవల గ్రామంలో నాగదేవత విగ్రహాలను ప్రతిష్టించిన అశ్వత్థకట్ట వద్ద శ్రీరామనవమి వేడుకలను వక్కలిగ కులస్థులు ఘనంగా నిర్వహించారు. అశ్వర్థకట్ట వద్ద భక్తులకు పానకం, పెసరపప్పులు పంపిణీ చేశారు. తదనంతరం శ్రీరామ భజనలు, కీర్తనలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రముని, రంగప్ప, వైస్ సర్పంచ్ హనుమంతరాయప్ప, నాగరాజు, భీమప్ప, శ్రీధర్ ,మారుతి, రాము తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

కంబదూరు ,మార్చి 27, ప్రభాతవార్త

మండల కేంద్రంలో శుక్రవారం విషాద ఘటన చోటుచేసు కుంది. స్థానికంగా నివసిస్తున్న ఆదాం వలి (35) ప్రమాద వశాత్తు కరెంట్ షాక్‌కు గురై మృతి చెందాడు. పోలీసులు వివరాల మేరకు ఇంటి వద్ద నీటి అవసరాల కోసం తెచ్చిన వాటర్ పంపును అమర్చుతున్న సమయంలో వైర్లలో అకస్మాత్తుగా కరెంట్ సప్లై కావడంతో ఆయనకు తీవ్రంగా షాక్ తగిలింది. వెంటనే అపస్మారక స్థితిలో పడిపోయిన ఆయనను చికిత్స నిమిత్తం కళ్యాణదుర్గం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూవల్ చేయడం పట్ల హర్షం

రామగిరి, మార్చి 27 ప్రభాతవార్త


చిత్రపటాకలు పాలాభిషేకం చేస్తున్న ప్రజలు

మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ అయినా సందర్భంగా ఫాదర్ ఫెర్రర్ సీఎం చంద్రబాబు నాయుడు, పరిటాల రవీంద్రల చిత్రపటాలకు పరిటాల శ్రీరామ్ అన్న ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, ఎస్సీ కాలనీ వాసులు పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ప్రధాని నరేంద్రమోడీ, మంత్రి నారాలోకేష్‌లకు వెంకటాపురం గ్రామ ప్రజలు తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రెన్యువల్ కోసం పోరాడిన పరిటాల శ్రీరామ్ అన్నకు ఎమ్మెల్యే సునీతకి కాలనీ తరుపున వెంకటపురం గ్రామ ప్రజలు తరుపున ప్రత్యేకధన్యవాదములు తెలియజేశారు.

# షేక్షానుపల్లిలో వైభవంగా వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ

-ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి


నూతనంగా ఆవిష్కరించిన వడ్డే ఓబన్న విగ్రహం


విగ్రహావిష్కరణలో పాల్గొని రిబ్బన్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, మార్చి 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని షేక్షానుపల్లి గ్రామంలో శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం వైభవంగా జరిగింది. గ్రామ సర్పంచ్ లింగన్న తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మెన్ నరిశెటి విజయభాస్కర్‌తో కలిసి రిబ్బన్ కత్తిరించి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ వడ్డే ఓబన్న బ్రిటీష్-ఈస్ట్ ఇండియా పరిపాలనను వ్యతిరేకిస్తూ వడ్డే ఓబన్న గెరిల్లా ఉద్యమాన్ని నడిపారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మెన్ ఎం.వి.రమణయాదవ్, జె.రాంపురం సర్పంచ్ తిరుపాల్ యాదవ్, వైఎస్సార్‌సీపీ నాయకులు రామలింగప్ప, సత్యప్ప, బుషప్ప, బి.విజయ్‌కుమార్, చిన్నముష్టూరు ఎర్రిస్వామి, కోనాపురం హనుమంతు, ఎర్రిస్వామి, మీనుగ రవి, శీనప్ప, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జల సంరక్షణ, నీటి భద్రత, భూగర్భ జలాల పెంపు, పంట మార్పిడులతో కరువు నివారణ

-విజయవాడలో జరిగిన కరువు నివారణ-ఉపశమనం శిక్షణకు హాజరైన ఉరవకొండ ఏడీఏ ఎస్.సత్యనారాయణ

ఉరవకొండ, మార్చి 27 ప్రభాతవార్త


శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉరవకొండ ఏడీఏ ఎస్.సత్యనారాయణ

కరువు నివారణకు జల సంరక్షణ, నీటి భద్రత, భూగర్భ జలాల పెంపు, పంట మార్పిడులు అవసరమని అధికారులు పేర్కొన్నారు. విజయవాడలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో (ఎన్ఐడీఎం) ఈనెల 25వ తేదీ నుండి 27 వరకు మూడు రోజులపాటు జరిగిన కరువు నివారణ-ఉపశమనం శిక్షణ కార్యక్రమానికి ఉరవకొండ ఏడీఏ ఎస్.సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏడీఏ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ డ్రాట్ మ్యాన్యువల్, శాస్త్రీయ పద్ధతుల ద్వారా కరువును ఎదుర్కొనుట, కరువును అంచనా వేయుట, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఆర్థిక వనరులు పొందడం, కరువు సిద్ధపాటు, ఉపశమన చర్యలపై శిక్షణ ఇచ్చారని తెలిపారు. రాయలసీమ ప్రాంతంలో వర్షాలు పడని పరిస్థితుల్లో నీటి కొరతను అధిగమించడానికి జల సంరక్షణ, నీటి భద్రత, భూగర్భ జలాల పెంపు, పంట మార్పిడి, కరువును తట్టుకునే రకాలు, నీటి పొదుపు పద్ధతులు, కరువు సహాయక చర్యలు, ఆహారం, నీరు అందించడం ప్రధానమైనవని వివరించారన్నారు. గ్రామస్థాయిలోనే విపత్తు సమయాల్లో వివిధ కమిటీలను ఏర్పాటు చేసి సిద్ధపాటు చర్యలు తీసుకోవడం, కరువు నివారణ చర్యలైన జల సంరక్షణ పెంపు, వ్యవసాయ పద్ధతులు, ఆటవీకరణ, కరువు పీడిత ప్రాంతాల్లో ఉపాధిహామీ పథకం ద్వారా నీటి పారుదల పనులు, పశువులకు మేత, నీటి సరఫరా ఏర్పాటు చేయాలని సూచించారన్నారు. భారత వాతావరణశాఖ సమాచారం మేరకు రైతులను అప్రమత్తం చేయడం, పంటల బీమా సౌకర్యం కల్పించడం, సమర్థవంతమైన కరువు నిర్వహణ ద్వారా నీటి కొరతను అధిగమించి ఆహార భద్రతను, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవచ్చన్న అంశాలను శిక్షణలో కూలంకుశంగా వివరించారన్నారు. కాగా ఉరవకొండ ఏడీఏ ఎస్.సత్యనారాయణను వ్యవసాయశాఖ అనంతపురం జిల్లా నుంచి శిక్షణ కార్యక్రమానికి నామినేట్ చేయగా ఎన్ఐడీఎం జాయింట్ డైరెక్టర్ పి.ఎస్.రెడ్డి చేతుల మీదుగా పార్టిసిపేషన్ సర్టిఫికేట్ పొందారు.


సర్టిఫికేట్ అందుకొంటున్న ఏడీఏ ఎస్.సత్యనారాయణ

# కన్నుల పండుగగా శ్రీరామ నవమి వేడుకలు

- మండల వ్యాప్తంగా భక్తులతో కిటికిటలాడిన శ్రీసీతారామ దేవాలయలు

బెలుగుప్ప, మార్చి 27 ప్రభాతవార్త


కళ్యాణ మహోత్సవంలో శ్రీ సీతారాములు

మండలంలోని బెలుగుప్ప, నక్కలపల్లి, గుండ్లపల్లి, దుద్దేకుంట, బూదిగుమ్మ, రమినేపల్లి, జీడిపల్లి, ఆవులన్న గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు కనుల పండగ నిర్వహించారు. మండలంలోని నక్కలపల్లి, బెలుగుప్ప గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తుల నడుమ పురోహితులు చేతుల మీదుగా శ్రీ సీతారామ కళ్యాణోత్స వం నిర్వహించారు. బెలుగుప్ప గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం తిరుపతి వేద పాఠశాల అర్చకులచే కళ్యాణం నిర్వహించారు. స్వామివారి కళ్యాణం తిలకించడానికి గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ ఆంజనేయ స్వామి భక్తులు బెలుగుప్ప గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం నుండి పురవీధులు గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జైశ్రీరామ్ అంటూ నినాదాల పలికారు, సాయంత్రం బెలుగుప్ప, నక్కలపల్లి గ్రామంలో ప్రత్యేకంగా అలంకరించిన ఉత్సవ విగ్రహాలను పూలతో అలంకరించిన ట్రాక్టర్లలో ఉంచి పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించడం జరిగింది. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు రాత్రి భక్త మండలి వారిచే భజన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వచ్చిన భక్తులతో దేవాలయాలు కిటకిటలాడాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


పండుగ సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులు

# జై శ్రీరామ్ నినాదాలతో శ్రీరాముని పట్ల భక్తిభావాన్ని చాటిన హిందువులు

## - ఆలయాల్లో ఘనంగా శ్రీరామనవమి పర్వదిన వేడుకలు
## - ఎద్దులపల్లిలో కన్నుల పండువగా సాగిన సీతారాముల కళ్యాణోత్సవం



జై శ్రీరామ్ నినాదాలతో హిందువుల ద్విచక్రవాహనాల ర్యాలీ



.సీతారామాంజనేయస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న హిందువులు



ప్రత్యేక అలంకరణలో సీతారాముల ఉత్సవ విగ్రహాలు



వేదమంత్రాల మధ్య సాగుతున్న సీతారాముల కళ్యాణోత్సవం

పామిడి, మార్చి 27 ప్రభాతవార్త

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం జై శ్రీరామ్ నినాదాలతో హిందువులు శ్రీరాముని పట్ల తమ భక్తిభావాన్ని చాటుకున్నారు. హిందువు లంతా కాశాయ పతాకాలను చేతబూని పట్టణ పురవీధుల్లో పెద్ద ఎత్తున ద్విచక్రవాహనాల ర్యాలీని చేపట్టి జై శ్రీరామ్ నినాదాలతో హోరెత్తించారు. పట్టణంలోని కోట వరాంజనేయస్వా మి, సీతారామాంజనేయ స్వామి దేవాలయాల్లో శ్రీరామనవమి పండుగను ఘనంగా నిర్వహించారు. సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకం అర్చనలు చేస్తూ పూజలు చేపట్టారు. ప్రత్యేకంగా అలంకరించిన సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలకు పల్లకిసేవను వైభవంగా జరిపి రామలక్ష్మణ జానకి జైభోలో హనుమాన్ అంటూ తలంబ్రాల కట్ట చుట్టూ ప్రదక్షణలు చేశారు. స్వాముల వారిని దర్శించుకునేందుకు భక్తాదులతో ఆయాదేవాల యాలు కిటకిటలాడగా వారంతా ప్రత్యేక పూజలు చేపట్టగా మహామంగళ హారతి గావించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఇదిలావుండగా మండల పరిదిలోని ఎద్దులపల్లిలో సీతారాముల కళ్యాణ మహోత్సవం వందలాది భక్తుల మధ్య కన్నుల పండువగా సాగింది. సీతారాముల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి అర్చకుల వేదమంత్రాలను వల్లిస్తూ శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవాన్ని చేపట్టారు. అనంతరం సీతారామ లక్ష్మణాంజనేయ ఉత్సవ విగ్రహాల గ్రామోత్సవాన్ని జరిపారు. స్వాముల వారిని దర్శించుకునేందుకు తరలివచ్చిన భక్తుల రద్దీతో ఆక్కడి ప్రాంతం కిటకిటలాడగా వారంతా ప్రత్యేక పూజలను చేపడుతూ వారి కృఫకు పాత్రులయ్యారు.

# రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్కు ఎఫ్సిఆర్ఎ అనుమతి లభించడం శుభపరిణామం

## - ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్

అనంతపురం న్యూటౌన్, మార్చి 27 ప్రభాతవార్త

దశాబ్దాలుగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, పేద ప్రజల అభ్యున్నతికి విశేష కృషి చేస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్కి కేంద్ర ప్రభుత్వం నుండి తిరిగి ఎఫ్సిఆర్ఎ (ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) అనుమతి లభించడం పట్ల ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ హర్షం వ్యక్తం చేసారు. ఈమేరకు దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబుకి పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నల్లపల్లి విజయ్ భాస్కర్ మాట్లాడుతూ.. ఈ అనుమతి లభించడం ద్వారా అంతర్జాతీయ దాతల నుండి నిధులను స్వీకరించడానికి ఉన్న అడ్డంకులు తొలగిపోతాయని, సంస్థ చేపడుతున్న విద్యా, వైద్య, సామాజిక సేవా కార్యక్రమాలు మరింత వేగంగా, విస్తృతంగా కొనసాగే అవకాశం ఏర్పడింది అని అన్నారు.



నల్లపల్లి విజయ్ భాస్కర్

# .శ్రీరామనవమి సందర్భంగా గ్రామీణ క్రీడల సందడి



ట్రాక్టర్ రివర్స్ పందెంలో మొదటి బహుమతి గెలిచిన నరేష్కు బహుమతి ప్రదానం.



ఇసుక మూట పందెంలో గెలిచిన విజేతకు బహుమతి ప్రదానం..

గార్లదిన్నె, మార్చి 27,ప్రభాతవార్త :

గార్లదిన్నె మండలంలోని పాత కల్లూరు, కల్లూరు గ్రామాలలో శ్రీరామ నవమి పండగ సందర్భంగా గ్రామీణ క్రీడలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ రివర్స్ పందెం, ఇసుక మూట పందేలు ఉత్సాహంగా సాగాయి.ట్రాక్టర్ రివర్స్ పందెంలో పామిడి గ్రామానికి చెందిన నరేష్ మొదటి బహుమతి గెలుచుకోగా, వంక రాజు కాలువకు చెందిన నరేంద్ర రెండవ బహుమతి, కేశవాపురం హరి మూడవ బహుమతిసాధిం చారు. అదేవిధంగా తరిమెల రోడ్డులో జరిగిన ఇసుక మూట పందెంలో చిత్రసేడు సుధాకర్ మొదటి బహుమతి, పాత కల్లూరుకు చెందిన అక్షిం తల ఆనంద్ రెండవ బహుమతి, వంక రాజు కాల్వకు చెందిన ఎర్రి స్వామి మూడవ బహుమతి గెలుపొందారు. ఇక కల్లూరు గ్రామంలోని వినాయకుని గుడి వద్ద జరిగిన ఇసుక మూట పందెంలో సుధాకర్ మొదటి బహుమతి, అర్జున్ రెండవ బహు మతి, రాజేష్ మూడవ బహుమతి, అమర్ నాలుగవ బహుమతి సాధించారు.ఈ కార్యక్రమాల్లో గ్రామస్థులు సంప్రదాయ క్రీడలను ఆస్వాదించారు..

# కల్లూరు అగ్రహారంలో సీతారాముల కళ్యానోత్సవం



కల్లూరు అగ్రహారంలో సీతారాముల కళ్యానోత్సవంలో అలంకరించిన ఉత్సవ విగ్రహాలు.

.గార్లదిన్నె, మార్చి 27,ప్రభాతవార్త :

గార్లదిన్నె మండలంలోని కల్లూరు అగ్రహారంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యానోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలతో అందంగా అలంకరించి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చి శ్రీ సీతారాముల దర్శనం చేసుకున్నారు. పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. కల్లూరు చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత భక్తి భావంతో నింపారు. కళ్యానోత్సవం అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.సాయంత్రం సీతారాముల ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా గ్రామంలో ప్రదర్శించగా, భక్తులు హర్షధ్వానాలతో పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు కలిసి ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించారు. ఈ వేడుకలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి...

# సమాజాన్ని కలిపే శక్తులే దేశాన్ని ముందుకు తీసుకెళ్తాయి

## - యుజేపిసి కన్వీనర్ జాఫర్





మజ్జిగ, మినరల్ వాటర్, కూల్ డ్రింగ్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, మార్చి 27 ప్రభాతవార్త

శ్రీ రామనవమి శోభాయాత్రలో పాల్గొన్న హిందూ సోదరులకు ముస్లిం యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు మజ్జిగ, మినరల్ వాటర్, కూల్ డ్రింక్స్ పంపిణీ చేయడం ద్వారా నిజమైన భారతీయ సెక్యులర్ విలువలను.. మరోసారి ప్రదర్శించారు. వేలాది మందితో అనంతపురం పట్టణంలో జరిగిన శోభా యాత్రకు తమ వంతు సంఘీభావంగా ముస్లిం యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు మజ్జిగ, మినరల్ వాటర్, కూల్ డ్రింక్స్ పంపిణీ చేయడం అందరితో కలసిమెలసి పండుగ శుభాకాంక్షలు తెలియచేయడంతో మతసామరస్యం వెల్లివిరిసింది. భారతీయ సెక్యులరిజం అంటే అన్ని మతాలను సమానంగా గౌరవించడం, ఎవరినీ వివక్ష చూడకుండా అందరికీ సమాన హక్కులు కల్పించడం..ఇది మతాల మధ్య విభేదాలను పెంచకుండా, ఐక్యతను ప్రోత్సహించే భావన.. ప్రస్తుతం దేశంలో కొంతమంది విభజన రాజకీయాలు చేస్తూ, మతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో, ముస్లిం యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు చేపట్టిన ఈ కార్యక్రమం అలాంటి శక్తులకు గట్టి సమాధానంగా నిలిచింది. మతం పేరుతో ప్రజలను విడదీయాలని చేసే ప్రయత్నాలకు ఇది స్పష్టమైన ప్రతిఘటనగా మారింది. ఈ సందర్భంగా యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు జాఫర్ జిరాత్ గౌస్, దాదా గాంధీ, రిజ్వాన్, తాజుద్దీన్, సైఫ్ భాషా మాట్లాడుతూ.. మతం మనిషిని విభజించడానికి కాదు, మనుషులను కలిపేందుకు. హిందూ-ముస్లిం ఐక్యతే ఈ దేశ బలం. నిజమైన భారతీయ సెక్యులరిజం అనేది ఒక్క మతాన్ని మాత్రమే కాకుండా అన్ని మతాలను సమానంగా గౌరవించడం. ఎవరైనా ఈ ఐక్యతను దెబ్బతీయాలని చూస్తే, సమాజం మొత్తం కలిసి కట్టుగా ఎదుర్కొంటుంది అని స్పష్టం చేశారు. అనంతపురం ప్రజలు ఈ కార్యక్ర మాన్ని ఘనంగా అభినందిస్తూ, ఇది కేవలం సేవా కార్యక్రమం మాత్రమే కాదు, సామాజిక బాధ్యత, నిజమైన రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండటం అని కొనియాడారు.

# బాధ్యతాయుత నీటి నిర్వహణ

## - అనంత జిల్లాలో నీటి లభ్యతను బలోపేతం చేస్తున్న అల్ట్రాటెక్

అనంతపురం కల్చరల్, మార్చి 27 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో ఉన్న అల్ట్రాటెక్ ఇంటిగ్రేటెడ్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్, ఆంధ్రప్రదేశ్ సిమెంట్ వర్క్స్, ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా బాధ్యతాయుత నీటి నిర్వహణపై తన నిబద్ధతను పునరుద్ఘాటించిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. సమర్థవంతమైన నీటి నిర్వహణ పద్ధతులు, పాలన వ్యవస్థలను అమలు చేస్తూ, ఈ యూనిట్ తన ప్రాంగణంలోనే కాకుండా, పనిచేస్తున్న కమ్యూనిటీల్లో కూడా నీటి సేకరణ, వినియోగ తగ్గింపు, పునర్వినియోగం, రీసైక్లింగ్పై చురుకైన చర్యలు తీసుకుంటోంది. ఈ యూ నిట్ యొక్క వాటర్షెడ్ ప్రాజెక్ట్ ప్రారంభమైనప్పటి నుండి గణనీయమైన పురోగతిని నమోదు చేసింది.

2025లో ఆంధ్రప్రదేశ్ సిమెంట్ వర్క్స్ 5.5 లక్షల క్యూబిక్ మీటర్లకు పైగా నీటిని సేకరించి, భూగర్భ జలాల పునరుజ్జీవనానికి తోడ్పడింది. ప్రాజెక్ట్ ఆరంభం నుండి ఇప్పటివరకు సంచితంగా 22 లక్షల క్యూబిక్ మీటర్లకు పైగా నీటిని సేకరించి, భూగర్భ జలాల స్థాయిని మెరుగుపరిచింది.

ఈ ప్రయత్నాలలో భాగంగా, ఈ విభాగం తన కార్యకలాపాలు కొనసాగించే ప్రాంతాల్లో (మార్చి 31, 2025 నాటికి) మొత్తం 13 చెక్డ్యామ్లు, నీటి ట్యాంకులు, మునిగిన చెరువుల నిర్మాణాలను పూర్తి చేసింది. అదే సమయంలో ఈ కార్యక్రమాల ద్వారా 3,600 మందికి పైగా రైతులు లబ్ధి పొందారు. ఎఫ్వై 25 నుండి ఉపయోగించిన మొత్తం డేటా ఆడిట్ చేయబడింది. 2025 క్యాలెండర్ సంవత్సరానికి సంబంధించిన డేటా ఆడిట్ చేయబడలేదని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# కొప్పలకొండలో గ్రామీణ క్రీడల సందడి

గార్లదిన్నె, మార్చి 27,ప్రభాత వార్త :గార్లదిన్నె మండలపరిధిలోని కొప్పలకొండ గ్రామంలో గ్రామీణ క్రీడల సందడి కనిపించింది. గ్రామీణ క్రీడలలో భాగంగా నిర్వహించిన ఇరుసు పందెం పోటీలు ఉత్సాహంగా సాగాయి. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీని ఆసక్తిగా వీక్షించారు. పోటీలో పాల్గొన్న క్రీడాకారులు తమ శారీరక దృఢత్వం, నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

డప్పుల శబ్దాలతో, హర్షధ్వానాలతో గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది..



గ్రామీణ క్రీడలలో భాగంగా ఇరుసు పందెంలో తన ప్రతిభను ప్రదర్శిస్తున్న క్రీడాకారుడు.

# గార్లదిన్నెలో శ్రీరామనవమి వేడుకలు..

## బైక్ ర్యాలీతో జై శ్రీరామ్ నినాదాల మార్మోగింపు.



బైక్ ర్యాలీలో జై శ్రీరామ్ నినాదాలతో పాల్గొన్న భక్తులు.

.గార్లదిన్నె, మార్చి 27,ప్రభాతవార్త:

గార్లదిన్నె గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీరాముని రథోత్సవంలో భాగంగా భక్తులు బైక్ ర్యాలీ నిర్వహించారు. జై శ్రీరామ్ నినాదాలతో గ్రామ వీధులు మార్మోగిపోయాయి. ఈ శోభాయాత్రలో ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ శాఖ కార్యకర్తలు, హిందూ బంధువులు, వివిధ ఆలయాల కమిటీ సభ్యులు, పూజారులు పాల్గొన్నారు. కులమత భేదాలు లేకుండా గ్రామస్థులు అందరూ ఒక్కటై పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తి, ఉత్సాహం కలగలిపిన ఈ కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది.

# గ్రామ ప్రజలు ఎవరు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడకుండా ప్రజలకు నీరు అందిస్తాం.

## పంచాయతీ అభివృద్ధి అధికారి సర్దార్ వలి.



బోరు మరమ్మతు చేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, మార్చి 27 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం రాచా నవపల్లి పంచాయితీలో నివసించే ప్రజలు ఎవరు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడకుండా వారికి నీరు అందిస్తామని పంచాయతీ అభివృద్ధి అధికారి సర్దార్ వలి తెలిపారు. శుక్రవారం గ్రామంలోని ఆర్ ఎన్ ఆర్ కాలానిలో గల బోరులోని మోటార్ చెడిపోవడం తో ఆ బోరుకు నూతన మోటార్ బిగించే పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీలోని ఆర్ ఎన్ ఆర్ కాలనీ లో గల మోటార్ ఖాళీ పోయి ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న విషయం నా దృష్టికి రావడంతో పంచాయితీలోని ప్రజలు తాగునీటితో ఎటువంటి ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకుని, ఆ బోరుకు నూతన మోటా ర్ ను బిగించి ప్రజలకు తాగునీరుఅందించడం జరిగింద న్నారు. వేసవికాలంలో ప్రజలకు నీటీ సమస్య తలేతకుండా తగుచర్యలుతీసుకుంటమన్నారు.

# 33 కే వి విద్యుత్ తీగల తగిలి యువకుడికి తీవ్ర గాయాలు



విద్యుత్ తీగల తగిలి తీవ్రంగా గాయపడిన యువకుడు అశోక్.

అనంతపురం రూరల్, మార్చి 27 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయతీ బి ఎన్ ఆర్ కాలనీలో 33 కేవి విద్యుత్ తీగలు తగిలి బీ ఎన్ ఆర్ కాలనీకి చెందిన అశోక్ అనే యువకుడు తీవ్ర గాయాలకు గురి కావడం జరిగిందని స్థానిక ప్రజలు, ఎంపీటీసీ గాయత్రీ దేవి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి అశోక్ మిద్దె పైన నడుచుకుంటూ వెళుతుంటే విద్యుత్ షాక్ తగిలి చాలా సీరియస్ గా ఉన్నదని ఏఈ కి సమాచారం ఇవ్వడంతో ఆయన వెంటనే విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయించడం జరిగిందన్నారు. గత 20 సంవత్సరాల నుండి ఈ లైన్ మార్చాలని కోరుతూ ఎన్నో పోరాటాలు చేసామని అయినా ఇంతవరకు అక్కడ ఉన్న 33 కే వి విద్యుత్తు లైను ను మార్చకపోవడంతో ఆ విద్యుత్తు లైన్లో చాలామందిని పొట్టన పెట్టుకున్న ఈ కరెంటు లైన్ ను ఇప్పటికైనా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందించి ఈ లైన్ మార్పు చేయాలని కాలనీ ప్రజలు, స్థానిక ఎంపీటీసీ కే గాయత్రీ దేవి శ్రీనివాసులు కోరారు.

# అనంత రూరల్ గ్రామాల్లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు.



శ్రీరామనవమి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, మార్చి 27 ప్రభాతవార్త

అనంతరం మండల పరిధిలోని కక్కలపల్లి కాలనీ, కక్కలపల్లి, రుద్రంపేట, ఏ నారాయణపురం, అనంత రూరల్, రాజీవ్ కాలనీ, పాపంపేట ,కట్టకిందపల్లి,సిండికేట్ నగర్,రాచానపల్లి, కొడిమి, ఎన్ ఎన్ కుంట, అక్కంపల్లి, కురుకుంట, కామారుపల్లి, చిన్నంపల్లి, సోమల దొడ్డి, పాముర్తి,తాటిచెర్ల, కాటిగాని కాలువ, ఉప్పరపల్లి, ఆకుతోటపల్లి, ఇటుకలపల్లి, కందుకూరు, చియ్యేడు, పూలకుంట, మనీలా గ్రామపంచాయతీ లోని ఆలయ కమిటీ చైర్మన్ లు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజల ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించి, గ్రామాలలో సాయంకాలం సీతారాముల విగ్రహాలను గ్రామ వీధులలో ఊరేగించి శ్రీరామనవ వేడుకలు ఘనంగా నిర్వహించి, అనంతరం స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# పాముర్తాయి లో కన్నులపండువగా శ్రీ సీతారాముల కళ్యాణం.



శ్రీరామనవమి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, మార్చి 27 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం పాముర్తాయి గ్రామం లో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు, మహిళా లుహాజరయ్యారు. శుక్రవారం పాముర్తాయి లో ఉన్న శ్రీ సీతారాముల దేవాలయంలో గ్రామంలోని పెద్దల కుటుంబాల చేతుల మీదుగా శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంచిపెటి అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్,కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,గ్రామంలోని మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దాత సహకారంతో నిరుపేద చిన్నారులకు సంజీవిని సంస్థ దుస్తులు పంపిణీ



చిన్నారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న సంజీవిని సంస్థ నిర్వాహకులు

అనంతపురం మార్చి27 ప్రభాతవార్త

దాత సహకారంతో నగరంలో వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద కుటుంబాల చిన్నారులకు సంజీవి సంస్థ ద్వారా దాదాపు రూ.40వేల విలువైన దుస్తులను 50 మందికి పైగా అందజేశారు. సంజీవిని సంస్థ నిర్వాహకులు వి.వి.రమణారెడ్డి, సభ్యులు రాజు, శ్రీనివాసులు రెడ్డిలు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ హైదరాబాదు వాస్తవ్యులైన గడ్డ క్రిష్ణవర్ధన్ రెడ్డి, అనూషా రెడ్డిలు అమెరికాల్లో స్థిరపడ్డారని, వారికి దేవాన్ష్ రెడ్డి కుమారుడు వున్నాడని, కుమారుడు పుట్టిన రోజును పురస్కరించుకుని నిరు పేద కుటుంబల్లోని చిన్నారులకు కొందరికి ఒక పూట భోజనం, దుస్తులు అందజేయాలన్న ఆకాంక్షతో సంజీవిని సంస్థను ఆశ్రయించి సహాయం అందజేశారు. వారి కోరిక మేరకు నగరంలో వివిధ ప్రాంతాల్లో వున్న నిరుపేదల కుటుంబాల చిన్నారులను గుర్తించి వారికి భోజనం, నూతన దుస్తులు అందజేశామని, మానవత్వాన్ని చాటుకున్న దాత కుటుంబానికి సంజీవిని సంస్థ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రారంభమైన రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు



శ్రీదేవి, భూదేవి సమేత రంగ నాథస్వామి

తాడిపత్రిఅర్బన్, మార్చి 27 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం ఆలూరుకోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామి బ్రహ్మత్సోవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం అర్చకులు సుబ్బారావు, రంగనాథశర్మ, ఇంద్రకుమార్శర్మలు స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి ఆలూరుకోనలో విశ్వక్షేనారాధన, వాసుదేవ పుణ్యాహవాచనము, అంకురార్పణ, ధ్వజారోహణము, దీక్షాహోమం, కలశస్థాపన నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులు అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఓగేటి రంగనాయకులు, ఇఒ రామాంజనేయులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్రెడ్డి, ఆలయ సిబ్బంది కాశీ, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో శ్రీరామనవమి వేడుకలు



పూజల్లో పాల్గొన్న భక్తులు



పూజల్లో పాల్గొన్న భక్తులు

అమడగూరు, మార్చి 27 ప్రభాతవార్త

అమడగూరు మండలంలోని ఏ కొత్తపల్లి బొబ్బిలికోట కోదండ రామాలయం, అభయాంజనేయస్వామి దేవాలయం, చౌడేశ్వరి దేవాలయం, షిరిడిసాయిబాబా దేవాలయం, పిచలికొండ వీరాంజనేయస్వామి దేవాలయం, పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం, బిల్లూరు గట్టు లక్ష్మీనరసింహ దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. భక్తాదులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారికి కాయ కర్పూరాలు సమర్పించారు. అనంతరం భక్తులకు పానకం, పెసరబేడలను పంపిణీ చేశారు. ఆలయ ధర్మకర్తలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# మడకశిరలో పెరిగిన సైకిల్ జోరు..

**మొదటిపేజీ తరువాయి....** ప్రత్యేకంగా దృష్టిసారించారు. జిల్లాలో వెనుక బడిన ప్రాంతమైన మడకశిరను అన్నీ రంగాల్లో అభివృద్ధి చేయాలని ఆదిశగా ఎమ్మెల్యే రాజుకు ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఆయన ప్రతి పాదించిన పనులకు ఆమోదం తెలపడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను కూడా మంజూరు చేస్తు న్నారు. దీంతో అతి తక్కువ సమయంలోనే గతం కంటే భిన్నంగా మడకశిరలో అభివృద్ధి కార్యక్రమాలు జోరందుకున్నాయి.ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పలు పరిశ్రమలను నెలకొల్పేందుకు ఆయన ఇప్పటికే ప్రణాళికలను కూడా రూపొం దించారు.వాటిలో కొన్ని ఆచరణలో కూడా అమలు చేసి చూపిస్తున్నారు. అదేవిధంగా సాగునీటి వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఇరిగేషన్ కాలువల ఆధునీకరణ వంటి కార్యక్ర మాలను కూడా వేగంగా చేపడుతూ రైతు ప్రశంసలు అందుకుంటున్నారు. కొన్ని కార్యక్రమాలకు తన సొంత నిధులను కూడా వెచ్చిస్తున్నారు.అదేవిధంగా ఆయా గ్రామాల్లో అవసరమైన సిమెంట్ రోడ్లు, ఇతర భవనాలను కూడా శరవేగంగా చేపడుతు న్నారు. అందుకు అవసరమైన నిధులను రాబట్టేందుకు ఆయన తన వంతు పాత్ర పోషిస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి సహకారంతో కూడా నియోజకవర్గ పరిధిలో మరికొన్ని కార్యక్రమాలను చేపడుతూ మడకశిర అభివృద్ధి అదుర్స్ అనేలా పేరు తెచ్చుకుంటున్నారు.మాజీ ఎమ్మెల్సీ తో.. మరింత బలంజిల్లాలోని మిగిలిన నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీకి కొంతమంది మాజీ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ వారంతా పార్టీలో ఆశించిన స్థాయిలో కార్యక్రమాల్లో కనిపించడం లేదు. మడకశిర నియోజకవర్గ మాత్రం ఒకరు కాదు.. ఇద్దరు ఏకంగా తెలుగుదేశం పార్టీకి అండగా ఉండడంతో పాటు పార్టీ కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాల్గొంటున్నారు. స్థానిక ఎమ్మెల్యేతో కలిసి మరికొన్ని కార్యక్రమాల్లో కూడా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొంటూ తామంతా ఐక్యంగా ఉన్నామని చూపుతున్నారు. మొత్తం మీద ఇరువురు నేతల సహకారంతో మడకశిర అభివృద్ధిలో పరుగులు పెడుతుంది.

04ATP27_04ATP27.qxd 27-03-2026 PM 11:06 Page 1



# ప్రభుత్వ ఉద్యోగాలలో వ్యవసాయ ఇంజినీర్ల గుర్తింపు-అత్యవసర

అనంతపురం, మార్చి 27 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్న వ్యవసాయ ఇంజినీర్లకు ప్రభుత్వ ఉద్యోగాలలో సరైన గుర్తింపు కల్పించాల్సి న అవసరం అత్యంత ఆవస్యకంగా మారిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్ స్టూడెంట్స్ అసోసియేషన్ నేతలు ఎ.మహంతేష్, అఫ్జల్ బాషా, పూర్ణచందులు పేర్కొన్నారు. శుక్రవారం వారు మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంఎస్.రాజును వారి నివాసంలో కలసి వివిధ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయ ఇంజినీరింగ్ అనేది ఆధునిక వ్యవసాయానికి వెన్నెముకలాం టిదన్నారు. నీటి నిర్వహణ, సూక్ష్మ పిచికారీ విధానాలు (డ్రిప్, స్ప్రింక్లర్), యాంత్రీకరణ, మట్టి సంరక్షణ, పంటల ఉత్పాదకత పెంపు వంటి కీలక అంశాలలో వ్యవసాయ ఇంజినీర్ల సేవలు ఎంతో ముఖ్యమైనవిగా ఉన్నాయన్నారు. రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందించి, ఖర్చులు తగ్గించి, దిగుబడులు పెంచడంలో వీరి పాత్ర అపారమైనది. దాదాపు 40 సంవత్సరాలుగా వ్యవసాయ ఇంజినీరింగ్ కోర్సు కొనసాగుతున్నప్పటికీ, ఇప్పటికీ రాష్ట్ర స్థాయిలో వ్యవసాయ ఇంజినీర్ల కోసం ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయబ డకపోవడం విచారకరంగా భావిస్తున్నామన్నారు. వ్యవసాయ ఇంజినీరింగ్‌లో బీటెక్, ఎం.టెక్, పీహెచ్‌డీ వంటి ఉన్నత విద్యలను ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీ సెర్చ్ గుర్తింపు పొందిన విశ్వవి ద్యాలయాల నుండి పూర్తి చేసినప్పటికీ, అనేక మంది వ్యవసాయ ఇంజినీర్లు నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నారు. వారి సాంకేతిక నైపుణ్యాలు వ్యవసాయ రంగానికి ఎంతో ఉపయోగపడే విధంగా ఉన్నప్పటికీ, సరైన ఉద్యోగ అవకాశాలు లేకపోవడం బాధాకరం అన్నారు. అందువల్ల, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వ్యవసాయ ఇంజినీర్ల కోసం ప్రత్యేక డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఎఈఈ) పోస్టుల్లో వ్యవసాయ ఇంజినీర్లకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి. పొరుగు రాష్ట్రం తెలంగాణలో ఇప్పటికే ఐ అండ్ సిఎడి విభాగంలో వ్యవసాయ ఇంజినీర్లకు ప్రత్యేకంగా ఎఈఈ పోస్టులు మంజూ రు చేయడం గమనార్హం. అదే విధంగా, ఇంజినీరింగ్ విభా గం లో వ్యవసాయ ఇంజినీర్ల కోసం 56 ఎఓ/ఎస్‌సిఓఓ పోస్టు లను మంజూరు చేయాలని కోరుతున్నట్లు ఎమ్మెల్యేకి వివరించారు. ఇది వ్యవ సాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం విస్తరణకు దోహదపడటమే కాకు ండా, యువ ఇంజినీర్లకు ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సమస్యలను సానుకూలంగా పరిగణించి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా సహకరి స్తామని వారికి హామీ ఇచ్చారు. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలంటే, వ్యవసాయ ఇంజినీర్లకు తగిన గుర్తింపు, అవకాశాలు కల్పించడం అత్యంత కీలకం అన్నారు.



ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు వినతిపత్రం అందజేస్తున్న ఇంజినీరింగ్ గ్రాడ్యు యేట్స్ స్టూడెంట్స్ అసోసియేషన్ నేతలు

# ఆర్డీటీ సంస్థ ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యూవల్ అయిన సందర్భంగా ఆత్మీయ పలకరింపు

## కూటమి ప్రభుత్వానికి, ఎం.ఎస్.రాజు కి మాంచో ఫెర్రర్ కృతజ్ఞతలు..

మడకశిర టౌన్ మార్చి 27 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురంజిల్లా ప్రజల ఆశాజ్యోతి, బడుగు, బలహీనవర్గాల పాలిట వరంగా నిలిచిన ఆర్డీటీ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంస్థకు కేంద్ర ప్రభు త్వం ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యూవల్ చేసిన సందర్భంగా ఆర్డీటీ సంస్థ ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ మరియు వారి కుటుంబ సభ్యులను మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు,శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. గత వైసీపీ పాలన సమయం నుండి ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యూవల్ విషయంలో ఇబ్బందులు పడుతున్న ఆర్డీటీకి కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టిన సందర్భంగా మాంచో ఫెర్రర్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. మాంచో ఫెర్రర్ వారి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించిన ఎం.ఎస్.రాజు ఆర్డీటీకి పూర్వవైభవం రాబోతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. పేదవారికి నిస్వార్థంగా సేవలందించే ఆర్డీటీకి తన వంతు సహాయ సహకారాలు అందించే అవకాశం రావడం పట్ల ఎం.ఎస్.రాజు సంతోషం వ్యక్తం చేశారు. ఆర్డీటీ ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యూవల్ అయిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చెయ్యడం, మడకశిరలో కృతజ్ఞతా ర్యాలీ నిర్వహించి నందుకు మాంచో ఫెర్రర్ సంతోషం వ్యక్తం చేయడంతో పాటు ఎం.ఎస్. రాజును ప్రత్యేకంగా అభినందించారు. అంతే కాదు రెన్యూవల్ విషయంలో ప్రధాని మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా , కేంద్ర మంత్రులను కలిసి ఆర్డీటీ సమస్యను పరిష్కరిం చిన ప్రతి ఒక్కరికీ, ఎం.ఎస్.రాజుకు మాంచో ఫెర్రర్ వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉమ్మడి అనంతపురం పురోభివృద్ధిలో ఆర్డీటీ సంస్థ తన సేవలను నిర్విరామంగా కొనసాగించాలని, తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఎం.ఎస్.రాజు తెలిపారు. మాంచో ఫెర్రర్ మరియు వారి కుటుంబ సభ్యులను ఘనంగ సత్కరించారు.



మాంచో ఫెర్రర్ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

# పర్యావరణహితానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

## - అరటి మొక్కల పీచుతో తయారు చేసిన వస్తువులు వాడాలి - రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు

## - ఏప్రిల్ 1న కురుగుంటలో ఎగ్జిబిషన్.. ఎమ్మెల్యే సునీతకు అహ్వానం

రామగిరి, మార్చి 27 ప్రభాతవార్త

అరటి మొక్కల పీచుతో తయారు చేసిన వస్తువుల్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించి.. పర్యావరణహితం కోసం పాటు పడాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో అనంతపురం లేపాక్షి ఎంపోరియం వారు అరటి మొక్కల పీచుతో కళాత్మకమైన వస్తువుల ఎగ్జిబిషన్ ను నిర్వహించనున్నారు. అనంతపురం రూరల్ మండలం కురుగుంటలో ఏప్రిల్ 1న జరగనున్న ఎగ్జిబిషన్ కు ఎమ్మెల్యే పరిటాల సునీతను ఆహ్వానించారు. లేపాక్షి ఎంపోరియం మేనేజర్ తిమ్మప్ప, హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ అధికారులు రామగిరి మండలం వెంకటాపురంలో ఎమ్మెల్యే సునీతను కలిసి ఆహ్వాన పత్రిక అందేశారు. అనంతరం అనంతపురం జిల్లా డ్వామా పి.డి సలీం బాషా కూడా ఎమ్మెల్యే సునీతను కలిశారు. కేంద్ర ప్రభుత్వం ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ పథకం పేరును వీబీ జీరామ్ జీ పథకంగా మార్చిన విషయాన్ని వివరించారు. పథకం ఎలాంటి మార్పులు చేశారన్నది తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇటీవల పట్టణాల్లోనే కాకుండా గ్రామా ల్లో కూడా ప్లాస్టిక్ వస్తువుల వాడకం పెరిగిపోయిందన్నారు. దీని వలన పర్యావరణం పూర్తి స్థాయిలో దెబ్బతింటోందన్నారు. అందుకే వీటి స్థానంలో అరటి నారతో గృహ అవసరాలకు ఉపయోగపడు వస్తువులను ఉపయోగి ంచాలన్నారు. అరటి అనగానే మన హిందూ సంప్రదాయానికి చాలా దగ్గర సంబంధం ఉందని.. ఏదైనా పూజాది కార్యక్రమాలు మొదలుపె ట్టాలంటే అరటి ఆకులు, పిలకలతో, అరటిపళ్లతో మొదలు పెడతామమన్నారు. అదే అరటి నారతో తయారు చేయు వస్తువుల వలన ప్రకృతికి మన వ్యవసాయ భూములకు ఎటువంటి హాణి జరగదన్నారు. ఇలాంటి వస్తువుల తయారీ ప్రోత్స హించే విధంగా ఏప్రిల్1న ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేస్తున్నారని.. దీనిని ప్రతి ఒక్కరూ సందర్శించి వాటిని కొనుగోలు చేయాల న్నా రు. అలాగే వాటిని ఎలా తయా రు చేస్తారన్నది కూడా తెలుసు కోవచ్చన్నారు. ఈ కార్య క్రమా న్ని జిల్లా ప్రజలు విజ యవ ంతం చేయాలని ఎమ్మెల్యే సునీత కోరారు.



ఎమ్మెల్యే పరిటాల సునీతకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, మార్చి 27 ప్రభాతవార్త

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం తాడిపత్రి పట్టణంలోని యల్లనూరు రోడ్డులో ఉన్న వాల్మీకి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వాల్మీకి నాయకులు సూర్య ముని, రామాంజనేయులు ఆధ్వర యంలో వాల్మీకి విగ్రహానికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పాల్గొని వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. అనంతరం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా గాంధీనగర్‌లో ఉన్న సీతారాముల ఆలయంతో పాటు అభయాంజనేయస్వామి విగ్రహం వద్ద ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డిలు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జె.సి ప్రభాకర్‌రెడ్డి సొంత గ్రామమైన జూటూరులో సీతారాముల కళ్యాణంలో పాల్గొన్నారు. శ్రీరాముని ఆదర్శంగా తీసుకొని అందరూ ఆయన బాటలో నడవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డిలు



వాల్మీకి విగ్రహం వద్ద పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

# గుత్తి కోటలో వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం

గుత్తి, మార్చి 27 ప్రభాతవార్త

గుత్తి కోటలోని అతి పురాతనమైన రామస్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగ రంగ వైభవంగా జరిగిన సీతారాముల కళ్యాణోత్స వంలో ముఖ్యఅ తిథులుగా స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడుయాదవ్, గుత్తి టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, జనసేన నియోజకవర్గం కన్వీనర్ వాసగిరి మణికంఠ, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూరుబి, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారి కళ్యాణోత్సవాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భద్రాచలంలో ఉన్న రీతిన స్థానిక దేవస్థానంలో స్వాములవారి విగ్రహాలు ఉండడంతో భక్తజనులు పోటెత్తారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రామాయణం ఘట్టాలకు సంబంధించి రూపొందించిన నమూనాలు ప్రజలను విశేషంగా ఆకర్షించాయి. అదేవిధంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. అనం తరం భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చికెన్ శీనా, మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ కుమార్, ఎస్‌సి సెల్ నాయ కుడు దిల్‌కాశీనా, రామకృష్ణ, మహమ్మద్‌షఫీ, దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, తదితరు లు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



గుత్తి కోట రామస్వామి దేవస్థానంలో కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే తదితరులు

# వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

హిందూపురం మార్చి 27 ప్రభాతవార్త

మర్యాద పురుషోత్తముడు శ్రీరామనవమి పండుగ సందర్భంగా హిందూపురంలోని ఆలయాల్లో ఘనంగా శుక్రవారం వేడుకలు జరిగాయి. సూగూరు ఆంజనేయస్వామి దేవాలయం ఆలయంలో స్వామి వారికి స్వర్ణ కవచ అలంకరణ చేశారు. సీతారామ లక్ష్మణ హనుమాన్ సమేత రథోత్సవం నిర్వహించారు. సాయంకాలం ఉట్ల పరష కోలాహలంగా జరిగింది. ఆలయ పాలకమండలి చైర్మన్ వైసీ చంద్రశేఖర్, ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే పిఏలు వీరయ్య, బాలాజీ, ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు రామకృష్ణప్ప, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

దండు రోడ్డులోని ఏకశిలా హనుమాన్ ఆలయ ప్రాంగణంలో సాయంకాలం జరిగిన ఉట్ల పరుష పోటా పోటీగా సాగింది. స్వామి వారి దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు. పేట వెంకటరమణ స్వామి, శ్రీ ఆంజనేయ దేవాలయాల్లో కళ్యాణోత్సవాలు జరిగాయి. అనేక చోట్ల పానకం, పెసర బ్యాళ్ల ప్రసాదాలను పంపిణీ చేశారు.



స్వర్ణకవచాలంకరణ..



పూజల్లో ఎంపీ తదితరులు



హనుమాన్ దర్శనానికి భారీ జనం

# గ్రామీణ ప్రాంతాల్లో ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవాలు

## - హాజరైన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుత్తి, మార్చి 27 ప్రభాతవార్త

శ్రీరామనవమిని పురస్కరించుకొని మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జక్కలచెరువు గ్రామం, తొండపాడు బొలికొండ రంగనాథస్వామి దేవస్థానాల్లో జరిగిన సీతారాముల కళ్యాణోత్సవానికి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం వేద పండితుల సమక్షంలో శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవాలు ఘనంగా జరిగాయి. అనంతరం హాజరైన భక్తులకు వడ పప్పు, పానకం తీర్థ ప్రసాదాలుగా అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చికెన్ శీనా, కూటమి నాయ కులు, పెద్దఎత్తున ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



జక్కలచెరువు గ్రామంలో ఉత్సవానికి ఎమ్మెల్యే హాజరైన దృశ్యం

# శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, మార్చి 27 ప్రభాతవార్త

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నగరంలోని లక్ష్మినగర్, కోదండ రామాలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవంలో వైసిపి జిల్లా అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలో ్ల పాల్గొని వేద పండితుల ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలను అందుకున్నారు. అదే విధంగా నగరంలోని 5వ రోడ్డు భవాని చౌక్ వద్ద మాజీ కార్పోరేటర్ ఇషాక్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి హాజరై భక్తులకు అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీతారాములు ఆశీస్సులతో ప్రజలంతా సుభీక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ధర్మాన్ని కాపాడేందుకు జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత ప్రజా పాల కుడు శ్రీరా ముడని కొని యాడారు. ఆయా కార్యక్ర మాల్లో మాజీ మేయర్ మహ్మద్ వసీం, వైసిపి సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి చింత కుంట మధు, సీనియర్ నాయకులు కెవి.రమణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జానీ, సాంస్కృతిక విభాగం నగరాధ్యక్షులు కేశవరెడ్డి, విద్యార్థి విభాగం నగరాధ్యక్షులు కైలాష్, పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు.



తీర్థప్రసాదాలు అందుకుంటున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

# ప్రశాంతి నిలయంలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

పుట్టపర్తి రూరల్, మార్చి 27 ప్రభాతవార్త:

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో శ్రీరామచంద్రుని కళ్యాణ వేడుకలు సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. ప్రశాంతి నిలయంలో ఉదయం 8 :00 గంట లకు వేదమంత్రాలతో వేడుకలు ప్రారం భమయ్యాయి. తొలుత గణపతి పూజ నవగ్రహ పూజలతో ప్రారంభించి శాస్త్రోప్తమైన మాంగల్య ధారణ మంత్రాల మధ్య. శ్రీ సీతారాముల కళ్యాణం దేశ విదేశీ భక్తులకు కన్నుల పండుగగా జరిగింది. ఈ వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా బక్షణ సమర్పణ నిలిచింది. తెలంగాణ మరియు కర్ణాటక రాష్ట్రాలకు చెందిన భక్తులు 300కు పైగా రకాల నైవేద్యాలను భక్తి భావంతో సమర్పించారు. కళ్యాణ కార్యక్రమంలో ప్రధానమైన తలంబ్రాలు తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాల భక్తులు స్వయం గా తొలగించి పవిత్ర బియ్యాన్ని తలంబ్రాలుగా సమర్పించారు. పట్టు వస్త్రాలు బంగారు ఆభరణాలతో అలంకరించిన శ్రీరామచంద్రస్వామి సీతాదేవి విగ్రహాలను చూడ మనోహరంగా ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిం చాయి. తిరిగి సాయంత్రం 05:00 గంటలకు సాయి విద్యార్థుల భక్తి జీతా లతో ప్రారంభమైన వేడుకలు ప్రముఖ సంగీత గాయకురాలు శ్రీనిధి వెంకటేష్ బృందం అద్భుతమైన సంగీత గాన కచేరి నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ సాయిరామ నామ స్మరణతో ప్రశాంతి నిలయం మారుమ్రోగిపోయింది ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, హిమ వాహిని రత్నాకర్, దేశ విదేశీ భక్తులు పాల్గొన్నారు.



కళ్యాణ వేడుకలు నిర్వహిస్తున్న వేద పండితులు



31 జిల్లాల నుంచి తీసుకువచ్చిన తలంబ్రాలతో భక్తులు



సంగీత కచేరి నిర్వహిస్తున్న శ్రీనిధి వెంకటేష్ బృందం

# వైభవంగా సీతారామ కల్యాణ వైభోగం

అనంతపురం వైద్యం మార్చి 27 ప్రభాతవ

ఆదర్శానికి ప్రతీకగా నిలిచే శ్రీరామ నవమి వేడుకలు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఆలయాలలో పోటెత్తిన భక్తజన సందోహం మధ్య సీతారామయ్య కల్యాణోత్సవాలు కమనీయంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని మొదటిరోడ్డు శ్రీ కాశీవిశ్వేశ్వర కోదండ రామాలయంలో భద్రాచలం, ఒంటి మిట్ట రామాలయం నుండి తెప్పించిన ముత్యాల తలంబ్రాలు, అక్షింతలు, పట్టువస్త్రాలతో వేదపండితులు సీతారామ పరిణయ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు ఈవో నాగేంద్రుడు, చైర్మన్ నరేంద్ర చౌదరి నేతృత్వంలో సాగే బ్రహ్మోత్సవ వేడుకలను ధ్వజారోహణంతో ప్రారంభించారు. . సంప్రదాయ పచ్చటి పందిళ్లు వేసి వేల మంది సమక్షంలో కళ్యాణాన్ని వేదపండితుకు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్య అతిథిగా పట్టువస్త్రాలను సమర్పించారు. అదే విధంగా సాయిట్రస్టు ఆధ్వర్యంలో తపోవనంలోని శ్రీశివశక్తి బాలా మందిరంలో కళ్యాణోత్సవం, చందనోత్సవం కన్నులపండువగా సాగింది. పాతూరు సున్నంగేరులో ప్రాచీన రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు మనంగా జరిగాయి. సోమనాథనగర్, నాల్గోరోడ్డు, చెవిన్యూ కాలనీ, మారు తీనగర్, రెవిన్యూ కాలనీ, నాల్గోరోడ్డు, శ్రీనివాసనగర్, గీతామందిర్, కోర్టురోడ్డు వరదాంజనేయస్వామి ఆలయాలలో శ్రీసీతారాముల కళ్యాణారు కమనీయంగా జరిగాయి హౌసిం గుబోర్డు అభయాంజనేయస్వామి ఆలయం, తపోవనం జదీశ్వరాలయం. లక్ష్మీనగర్ లోని కోదండరామాలయం, ఐదోరోడ్డు రామాలయం తదితర చోట్ల పెద్ద ఎత్తున కల్యాణ వేడుకలు జరిగాయి. అన్నప్రసాదం పానకం వితరణ. ...శ్రీరాను నవమి సంప్రదా యాన్ని పాటిస్తూ నగరంలో పలుచోట్ల భక్తులకు పానకం పంపిణీ చేశారు. జేఎన్టీయూరోడ్డు సూహస్ర ట్రావెల్స్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పానకం పంపిణీ జరిగింది.పలు చోట్ల పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. అలాగే రాజురోడ్డు, పాతూరు వీధుల్లో జైన్ సంఘం ప్రతినిధులు వివిధ ఆదియాలో స్వామివారిని దర్శనం చేసుకుని వస్తున్న భక్తులకు పానకం, పెసరపప్పు ను అందించారు.



కల్యాణం జరిపిస్తున్న పురోహితుడు,



హాజరైన భక్తులు




పానకం పంపిణీ చేస్తున్న సహస్ర ట్రావెల్స్ ప్రతినిధులు

# శ్రీరామ నవమి వేడుకల్లో పరిటాల కుటుంబం

## - నసనకోటలో జరిగిన కళ్యాణోత్సవంలో పాల్గొన్న పరిటాల సునీత, శ్రీరామ్ - సందడిగా పార్వేట ఉత్సవం, ముత్యాలమ్మ, దుర్గమ్మ అమ్మవార్ల ఊరేగింపు - ప్రజలంతా సంతోషంగా ఉండాలని పూజలు

రామగిరి, మార్చి 27 ప్రభాతవార్త

శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పరిటాల కుటుంబసభ్యులు పాల్గొన్నారు. రామగిరి మండలం నసనకోటలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. ఈ వేడుకల్లో కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు. స్వామి వారి కళ్యాణవైభవాన్ని తిలకించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన పార్వేట ఉత్సవంలో కూడా పాల్గొన్నారు. గ్రామంలో ముత్యాలమ్మ, దుర్గమ్మ అమ్మవార్ల ఊరేగింపు కార్యక్రమం వైభవంగా సాగింది. ఈ ఉత్సవాన్ని వారు తిలకించారు. పిల్లలతో కలసి సందడిగా గడిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ శ్రీరామచంద్రుడు, అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. గ్రామస్థులతో కలిసి నవమి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. స్వామి వారి కృపా కటాక్షాలతో రానున్న మూడేళ్లలో ఈ ప్రాంతానికి శాశ్వతంగా సాగునీటి పరిష్కారం చూపుతామన్నారు...



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబ సభ్యులు

# కిరాతకుడిపై కాల్పులు..సర్వత్రా హర్షాతిరేకాలు

**మొదటి పేజీ తరువాయి....** పారిపోయే ప్రయత్నం చేశాడు. పోలీసులు మూడు రౌండ్లు గాలిలోకి కాల్పులు జరిపి నిలువరించే ప్రయత్నం చేశారు. అయినా ఆగకపోవ డంతో నిందితుడి రెండు కాళ్లకు మూడు రౌండ్లు కాల్పులు జరిపి నిలువరించారు. ఈ సంఘటన దావానలంలా బయటికి వ్యాపించడంతో జనంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. హంతకుడిని అంతమొందించారని పోలీసులపై ప్రశంసలు వ్యక్తమయ్యాయి. తీవ్రంగా గాయపడిన నిందితుడితో పాటు సీఐ, కానిస్టేబుల్‌ను చికిత్సకై తాడిపత్రి ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం నిందితుడు సర్వేష్‌ను అనంతపురానికి తరలించారు. సమాచారమందుకున్న ఎస్పీ జగదీష్ తాడిపత్రి ఆసుపత్రికి చేరుకొని సిబ్బందిని పరామర్శించారు. సంఘటన జరిగిన తీరును, అనంతర పరిణామాలను ఆయన మీడియాకు వివరించారు.



ప్రాథమిక చికిత్సానంతరం సర్వేష్



ప్రాథమిక చికిత్సానంతరం సర్వేష్



గాయపడిన సిబ్బందిని పరామర్శిస్తున్న ఎస్పీ, ఏఎస్పీలు